## క్లుప్తంగా

### వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం



ఆశ్రమంలో అన్నదాన చేస్తున్న దృశ్యం

పెద్దతిప్పసముద్రం : మండలంలోని యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ రాజశేఖర్ సతీమణి సాయి పల్లవి పుట్టిన రోజు సందర్భంగా శని వారం విజన్ ఆశ్రమంలోని వృద్ధులు, దివ్యాం గులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయి పల్లవి మాట్లాడుతూ తన భర్త చేస్తున్న సేవా కార్యక్రమాల్లో తాను కూడా పాలు పంచు కోవడం సంతోషంగా ఉందన్నారు.

### పంచాయతీ కార్యదర్శి సేవలు అభినందనీయం



సిద్ధయ్యను సన్మానిస్తున్న అధికారులు

పీలేరు రూరల్ : పదవీ విరమణ పొందిన దొడ్డిపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్ధయ్య సేవలు అభినందనీయమని ఎంపీడీవో శివశం కర్ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సిద్ధయ్యను పూల మాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దొడ్డిపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శిగా కొన్నేళ్లుగా విశేష సేవలందించారన్నారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో ఏవో రాజేశ్వరి, ఈవో పీఆర్‌డీ లతీఫ్ ఖాన్, సిబ్బంది నాగేంద్ర, శైలజ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీలక్ష్మీనరసింహుడికి విశేషపూజలు



స్వామివారికి పూజలు చేస్తున్న అర్చకులు

గుర్రంకొండ : గుర్రంకొండ, తరిగొండ గ్రామాల్లో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో స్వామివార్లకు విశేషపూజలు నిర్వహించారు. శని వారం టీటీడీ వారి ఆధ్వర్యంలో తరిగొండ ఆల యంలో వేకువజామునే స్వామివారికి పలు రకాల నైవేద్యాలు సమర్పించి అభిషేకాలు, అర్చ నలు చేశారు. తోమాల సేవ, ఏకాంతసేవ కావిం చారు. ఈసందర్భంగా స్వామివారిని రంగురం గుల పుష్పాలతో అందంగా అలంకరించారు. చారిత్రాత్మక గుర్రంకొండ కోటలోని శ్రీ నృసిం హస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకొని స్వామివార్లను సేవించుకొన్నారు. అర్చ కులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను పం పిణీ చేశారు. కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయఅర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అంటరానితనాన్ని రూపుమాపాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ చంద్రమోహన్

మదనపల్లె రూరల్ : సమాజంలో అంటరానిత నాన్ని రూపుమాపాలని తాలూకా ఎస్‌ఐ చం ద్రమోహన్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భర త్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని మాలేపా డులో శనివారం తహసీల్దార్ ధనంజయులు ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి పౌరు డు తన హక్కులను వినియోగించుకోవడంతో పా టు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నిమ్నజాతుల వారిని కించపరిచినట్లు మాట్లాడితే చట్టప్రకారం శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. గ్రామస్తులు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ, పంచాయతీ రాజ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు



ఆన్‌లైన్ టెస్టులో భాగంగా బస్సులో డీపీటీఓ

మదనపల్లె సిటీ : ప్రయాణికులకు మెరుగైన సౌక ర్యాలు కల్పించాలని డీపీటీఓ పి.రాము అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ–1,2 డిపో లలోని బస్సులను తనిఖీ చేశారు. బస్సుల కం డీషన్ పరిశీలించారు.బస్సుల్లో డీఎంతో పాటు ఆన్‌లైన్ టెస్టుకు వెళ్లి తనిఖీ చేశారు. బస్సులు సమయపాలన పాటించాలని సూచించారు. ప్రయాణికుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదన్నారు. సిబ్బంది ఆదాయం పెంచేం దుకు కృషి చేయాలన్నారు. హైదరాబాదుకు వెళ్లే స్టార్‌లైనర్ బస్సును పరిశీలించారు.

# అభివృద్ధి పనులు లేక తలదించుకొంటున్నాం

- వార్డుల్లో నిర్లక్ష్యంపై కౌన్సిలర్ల ఆగ్రహం
- నిరసనగా కౌన్సిలర్ రాజేష్ వాకౌట్
- ప్రైవేటు వసూళ్లను ఫొటోలతో ప్రశ్నించిన కౌన్సిలర్
- ఇరిగేషన్‌లో ఉంటే బాహుదా పనులు ఎలా చేస్తారు?
- రూ.4.75 కోట్ల పనులకు, 37 పోస్టుల భర్తీకి కౌన్సిల్ తిరస్కరణ



సచివాలయాల్లో సిబ్బంది లేకపోవడంపై కమిషనర్‌ను ప్రశ్నిస్తున్న చైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె : 'వార్డుల్లో చిన్న పనులైనా చేయించలేక ప్రజల ముందు తలదించుకుంటున్నాం. అసలు మా వార్డు మున్సిపాలిటీలో ఉందా లేదా, మేం ఏం పాపం చేశాం. ఇకనైనా ప్రాధాన్యత క్రమంలో అభివృ ద్ధి చేయండి' అంటూ కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెల కొన్న సమస్యలు, అభివృద్ధిపై ప్రశ్నించారు. శని వారం స్థానిక మున్సిపల్ కార్యాలయ కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన సాధా రణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా కౌన్సిలర్లు అభివృద్ధిపై అధికారులను నిలదీశారు. పనులు చేసేందుకు ఇంకెంత కాలం కావాలంటూ ప్రశ్నించారు. కౌన్సిలర్ పి.రాజేష్ మాట్లాడుతూ వార్డులో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని కమిషనర్ ప్రమీలను ప్రశ్నించారు. సచివా లయాల్లో సిబ్బంది ఉండటం లేదని, ఈ వ్యవస్థ లక్ష్యం నీరుగారిపోతోందన్నారు. దీనిపై డీఈ శ్రావణి మాట్లాడుతూ వివరాలు చెబుతుండగా అందులో ఎన్ని పనులు చేశారని ప్రశ్నించారు. సచివాలయ సిబ్బంది సెలవులో ఉన్నారని కమిషనర్ చెప్పగా అస హనంతో ఆయన వాకౌట్ చేసి వెళ్లిపోయారు. కౌన్సి లర్ ఎం.వెంకటరమణ మాట్లాడుతూ తన వార్డులో ఏఏ పనులు చేశారో చెప్పాలన్నారు. డీఈ ఐదు పనులకు రూ.50 లక్షల పనులు చేశామని చెప్పగా ఆ పనులు ఎక్కడ చేశారో చూపిస్తారా అని సవాల్ చేశారు. హైవేలో జరిగిన పనిని మున్సిపల్ ఖాతాలో వేస్తారా అని నిలదీశారు. కౌన్సిలర్ కే.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఏడాదిగా బిల్లులు మంజూరుకాక కాం ట్రాక్టర్ల వ్యవస్థ నిర్వీర్యం అయిందన్నారు. టీడీపీ పాలనలో పైసా అభివృద్ధి జరగలేదన్నారు. గ్రీన్‌చా నల్ వస్తే ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేయాలని కోరారు. కౌన్సిలర్ పి.తులసీ మాట్లాడుతూ తన వార్డు మున్సిపాలిటీలో ఉందా లేదా, మున్సిపల్ ఓటర్లుకారా, ఒక్క పని చేయట్లేదు, అజెండాలో అభివృద్ధి పనులు పెట్టడం లేదంటూ నిరసన వ్యక్తం చేశాక సమావేశం నుంచి వెళ్లిపోయారు.

**ఆ అభివృద్ధి పనులు ఆపండి :**

అజెండాలో ఆమోదం కోసం పెట్టిన 35 పనులకు సంబంధించిన రూ.4.75 కోట్ల 35 పనుల ప్రతి పాదనను ఆపాలని కౌన్సిలర్ బీఏ.ఖాజా హుస్సేన్ ప్రతిపాదించగా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అలాగే ప్రజారోగ్యం, ఇంజినీరింగ్ విభాగంలో ఖాళీగా ఉన్న 37 పోస్టుల భర్తీకి కూడా ఆమోదం తెలపలేదు. రూ.31.67 లక్షలతో చేపట్టిన పూడిక తీత పనుల టెండర్‌ను తిరస్కరించారు. తాగునీటి రవాణా కోసం రూ.1.52 కోట్ల టెండర్లను తిరస్క రించారు. పట్టణంలోని 27 సచివాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి అద్దె చెల్లిం చాలని ఖాజా కమిషనర్‌ను కోరారు. బాహుదా వం కలో పూడికతీత విషయమై జరిగిన చర్చలో వంక జలవనరులశాఖ పరిధిలోకి వస్తుందని కమిషనర్ చెప్పగా అలా అయితే లక్షల ఖర్చు పెట్టి పనులు ఎందుకు చేయిస్తున్నారని ప్రశ్నించారు.

**ఆధారాలతో అక్రమాలపై నిలదీత :**

వారపుసంతలో రెండు నెలలుగా గేటును వసూలు చేస్తున్నది మున్సిపల్ సిబ్బందా లేదా ప్రైవేటు వ్యక్తులా అని కౌన్సిలర్ షేక్ ముబీనా కమిషనర్‌ను ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తులు గేటు వసూలు చేస్తున్న ఫొటోలను కౌన్సిల్ హాలులో ప్రదర్శించడం తో కమిషనర్ స్పందించలేకపోయారు. వైస్‌చైర్మన్ షేక్ నూర్ ఆజం మాట్లాడుతూ బాహుదా, బుగ్గవం కల్లో నిర్వహణ లేక వ్యాపారులు చెత్తతో నింపే స్తున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వంకల్లో పనులు చేయించినా మళ్లీ చెత్త వేస్తుంటారని దీనికి శాశ్వత పరిష్కారం చూడాలని కోరారు.

**వ్యవస్థను దూరం చేస్తారా?**

ప్రజల ముంగిటకే సేవలు అందించేందుకు వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవ స్థను ప్రజలకు దూరం చేస్తారా అని చైర్‌పర్సన్ మనూజారెడ్డి కమిషనర్ ప్రమీలను నిలదీశారు. సచి వాలయాల్లో సిబ్బంది సెలవులో ఉంటే అందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాలు మొదలుకావడంతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు పారిశుద్ధ్య పనులు చేపట్టాల న్నారు. డెంగీ, మలేరియా ప్రబలకుండా నివారణ చర్యలు, ఫాగింగ్ పనులు చేయాలని ఆదేశించారు.

### హెచ్ఐవీ నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

తంబళ్లపల్లె : హెచ్ఐవీ సోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ తేజస్వి అన్నారు. శనివారం మండల కేంద్రమైన తంబళ్లపల్లె సంత, బస్టాండులో ఏపీ శాక్స్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో కేసీ నటరాజ్ కళాబృ ందం కళాజాత ద్వారా హెచ్ఐవీ/ ఎయిడ్స్ నివా రణపై అవగాహన కల్పించారు. అనుమానం ఉన్న వారు ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు చేసుకోవాల న్నారు. పరీక్షల్లో హెచ్ఐవీ సోకినట్లు నిర్ధారణ అయితే మందులు ఉచితంగా ఇస్తారన్నారు. హెచ్ ఐవీ యాక్టు 2017 గురించి వివరించారు. హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష చూపరాదన్నారు. కార్యక్రమం లో ఐసీటీసీ కౌన్సిలర్ చంద్రమోహన్, కృషి సంస్థ మేనేజర్ శ్రీనివాసులు, సిబ్బంది సావిత్రి, రేఖ, చం ద్రనాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

### 108 అంబులెన్స్ సేవలు తనిఖీ



108 వాహన సేవలను పరిశీలిస్తున్న జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్

పీలేరు : 108 అంబులెన్స్ సిబ్బంది మెరుగైన సేవ లందించాలని జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. శనివారం పీలేరు ప్రభుత్వాస్పత్రిలో 108 అంబులెన్స్ సేవలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టీఆర్ వైద్య సేవల్లో భాగంగా సర్జరీలు జరిగేలా వైద్య మిత్రలు కృషి చేయాలని ఆదేశించారు. చెక్‌లిస్ట్ ప్రకారం తనిఖీ చేసి లాగ్ బుక్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైద్య మిత్ర లక్ష్మీ, 108 సిబ్బంది పాల్గొన్నారు.

### చౌక దుకాణాల పరిశీలన

బి.కొత్తకోట : మండలంలోని చౌక దుకాణాలను శనివారం తహసీల్దార్ మొహమ్మద్ అజారుద్దీన్ తనిఖీ చేశారు. ఆదివారం నుంచి చౌక డీలర్ల ద్వారా నిత్యావసరాల పంపిణీ ప్రారంభం అవుతుండటం తో డీలర్ల వద్ద సాంకేతిక పరికరాలు, వాటి వినియో గంపై పరిశీలనలు చేశారు. లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పంపిణీ చేపట్టాలని ఆయన డీలర్లను కోరారు.

### ఎనర్జీ అసిస్టెంట్‌కు గాయాలు

పెద్దతిప్పసముద్రం : మండలంలోని కందుకూరు సచి వాలయ పరిధిలో ఎనర్జీ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బాలుకు తీవ్ర గాయాలయ్యాయి. వర్షం కారణంగా విద్యుత్ వైర్లను సరి చేసేందుకు అతడు శనివారం విద్యుత్ స్తంభం ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందకు పడ్డాడు. విషయం తెలుసుకున్న డిస్కం ఏఈ గిరి హుటాహుటిన అతడిని మదనపల్లె ప్రభుత్వాసు పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తీసుకెళ్లారు.

### విజయకుమార్ సేవలు మరువలేనివి



విజయకుమార్‌ను సత్కరిస్తున్న చైర్మన్, కమిషనర్

మదనపల్లె : మున్సిపాలిటీలో 38 ఏళ్లపాటు సేవలు అందించిన రెవెన్యూ ఆఫీసర్ విజయకుమార్ అం దించిన సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్‌ప ర్సన్ వి.మనూజారెడ్డి, కమిషనర్ కే.ప్రమీల కొని యాడారు. శనివారం కౌన్సిల్ సమావేశం అనం తరం విజయకుమార్‌ను శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగి జీవితంలో చేసిన సేవలే గుర్తింపు తెస్తాయన్నారు. అనంతరం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో విజయకుమార్‌ను కమిషనర్, విభా గాల అధికారులు, సిబ్బంది సత్కరించారు.

## సేవా తత్పరుడు కృష్ణమూర్తి

**మానవత సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి**



క్రిష్ణమూర్తి దంపతులను సన్మానిస్తున్న ప్రముఖులు, అధ్యాపకులు తదితరులు

కలికిరి(వాల్మీకిపురం) : అధ్యాపకుడిగా, ప్రిన్సిపాల్‌గా 28 సంవత్సరాలు సుదీర్ఘ కాలం వేలాది మంది విద్యా ర్థులకు సేవలందించిన జామకాయల క్రిష్ణమూర్తి( జేకే) సేవా తత్పరుడుగా మంచి గుర్తింపు పొందారని మానవత సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి కొనియాడారు. వాల్మీకిపురానికి చెందిన విద్యావేత్త, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జే.క్రిష్ణమూర్తి శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వాల్మీ కిపురంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విచ్చేసిన మానవత సంస్థ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుంగనూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశా లల్లో అధ్యాపకులుగా, ప్రిన్సిపాల్‌గా జేకే సేవలందిం చి ఎందరో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారని గుర్తుచేశారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ బాబు, డిగ్రీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా. ఎం.రాఘవరెడ్డి, ప్రభుత్వ అధ్యా పకుల సంఘం అధ్యక్షులు ఏ.ఆర్.చంద్రశేఖర్ తదిత రులు జేకే, రమాదేవి దంపతులను దుశ్శాలువాతో స న్మానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు చిం తల వివేకానందరెడ్డి, కురుబ సంఘం రాష్ట్ర డైరెక్టరు వల్లిగట్ల వెంకటరమణ, వాల్మీకిపురం మార్కెట్ కమిటీ చైర్మెన్ కోసూరి చంద్రమౌళి, ఉప సర్పంచ్ బిడ్డల కేశవ రెడ్డి, మాజీ సైనికులు మదన్ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేంద్రాచారి, గాంధీ పేట రమణ, కోసూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కలసి కట్టుగా కృషి చేయండి

**ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి**



ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డిని సత్కరిస్తున్న నాయికులు

కురబలకోట : వైఎస్సార్ సీపీలో పార్టీ పదవులు పొం దిన నాయకులు, మహిళా నాయకురాళ్లు శనివారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిని పార్టీ కార్యాల యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలసి కృత జ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబె ట్టుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కలసి కట్టుగా కృషి చేయాలన్నారు. అధికార పార్టీ అక్రమా లను ఎక్కడికక్కడ ఎండగట్టాలని సూచించారు. కేడ ర్‌ను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల మనసును గెలవాలన్నారు. ప్రజలే పార్టీకి బలమన్నారు. ఇది పార్టీకి ప్రాణంగా నిలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వా సాన్ని కోల్పోయిందన్నారు. మళ్లీ జగన్‌ను ఆదరించ డానికి జనం ఎదురు చూస్తున్నారన్నారు. బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎంజి భూదేవి, పోరెడ్డి విశ్వారెడ్డి, రెడ్డి కుమారి, ఆర్కే కృష్ణారెడ్డి, ఆర్సీ ఈశ్వ ర్‌రెడ్డి, ఫజరుల్లా, కులదీప్‌రెడ్డి, ఎన్. రమాదేవి, లోకే ష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్డుకు నిత్యవసర సరుకులు అందించాలి



డీలర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ ఫణికుమార్

కలకడ : ప్రభుత్వ చౌకదుకాణ డీలర్లు అందరూ 15వ తేదీ వరకే చౌకదుకాణంలో అందుబాటులో ఉండి ప్రతి కార్డుదారుకు నిత్యవసర సరుకులు అం దించాలని తహసీల్దార్ ఫణికుమార్ ఆదేశించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మం డలంలోని ప్రభుత్వ చౌకధరల దుకాణం డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. ఎం డియూ వాహనాలను ప్రభుత్వం రద్దు చేయడంతో డీలర్లకే పంపిణీ బాధ్యత అప్పగించిందన్నారు. చౌక దుకాణాలలో ధరలపట్టిక,కే టాయించిన సమయం నోటీ స్‌బోర్డులో నమోదు చేయాలన్నారు. సమయ పాలన పాటించాలని ఆదేశించారు. వికలాంగులకు, వృద్ధులకు నిత్యవసరసరుకులను వారి ఇంటికి చేర్చే బాధ్యత కూడా డీలర్లదే అన్నారు. 15 వతేదీ వరకూ ప్రతిరోజు ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 8గం టల వరకు సరుకులు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు, డీలర్లు పాల్గొన్నారు.

## వెన్నుపోటులో చంద్రబాబుకు సరిలేరు

**ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి**



నేతలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి

బి.కొత్తకోట : వెన్నుపోటు రాజకీయాలు చేయడం లో సీఎం చంద్రబాబుకు ఎవరూ సరిలేరని, పోటీ దారులు లేరని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో ఈనెల 4న నిర్వహిస్తున్న వెన్నుపోటు దినం పోస్ట ర్లను పార్టీ నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఆ రోజు అంగళ్లు నుంచి కురబలకోట తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రజలు, పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్లి ప్రభుత్వ వంచనపై తహసీల్దార్‌కు విన తిపత్రం అందజేస్తారు. దీనికి సంబంధించి మండ లాలకు చెందిన పార్టీ ముఖ్యులు, పార్టీ పదవులు కలిగిన నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాగైనా గెలవడం కోసం కూటములతో జతకట్టి, గెలిచాక హామీలను విస్మరించి ఓట్లు వేసిన ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవా టేనని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో ప్రజలను మోసం చేయడం కోసమే అని ప్రజలు గుర్తించాలన్నారు. ప్రజల కోసం పనిచేసిన జగన్, వారి సంక్షేమం కోసం రూ.2.70 లక్షల కోట్లు నేరుగా లబ్ధి చేకూర్చారని, ఇది ఎవరికి సాధ్యంకాని సంక్షేమమన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి ఆదుకున్న నాయకుడు జగన్ అని అన్నారు. కార్య క్రమాల్లో ఎంపీపీ భూదేవి, సర్పంచులు పోరెడ్డి విశ్వారెడ్డి, ఆర్‌కే.కృష్ణారెడ్డి, నులక మనోహర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, బైసాని చం ద్రశేఖర్‌రెడ్డి, ఫజురుల్లా, కేవీ.రమణ, ఈశ్వర్‌రెడ్డి, కులదీప్‌రెడ్డి, పద్మజారెడ్డి, రమాదేవి పాల్గొన్నారు.

**'వెన్ను పోటు దినం' విజయ వంతం చేయాలి**

కలికిరి(వాల్మీకిపురం) : కూటమి ప్రభుత్వం ప్రజ లకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఫల్యానికి నిరసనగా ఈ నెల 4న నియోజకవర్గ కేంద్రం పీలే రులో నిర్వహించే 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాల్మీకిపురంలో మాజీ ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ప్రకటనలో పేర్కొ న్నారు.

## క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకోవాలి

**స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి శకుంతలమ్మ**



మాట్లాడుతున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి శకుంతలమ్మ

విద్యార్థులు చిన్నతనం నుంచి క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించుకోవాలని స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యదర్శి శకుంతలమ్మ అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం స్థానిక సీటీ ఎం రోడ్డులోని శాఖ గ్రంథాలయంలో ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాలను చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపా ధ్యాయులు బోధించే పాఠాలని శ్రద్ధగా విని, తల్లి దండ్రులు సలహాలను స్వీకరించి ఉజ్వల భవిష్య త్తుకు బాటలు వేసుకోవాలన్నారు. చెడు వ్యస నాలను దూరంగా ఉండాలని హితవు పలికారు. స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకు లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమం లో గ్రంథాలయ అధికారిణి వసంతకుమారి తదిత రులు పాల్గొన్నారు.

## నూతన ఉద్యాన పంటలపై అవగాహన

కలికిరి : కేవీకే ఆధ్వర్యంలో మండలంలోని రాజువా రిపల్లిలో నూతన ఉద్యాన పంటల సాగుపై వికసిత్ కృషి సంకల్ప అభయాన్‌లో భాగంగా శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మానికి విచ్చేసిన అనంతరాజుపేట కళాశాల ఉద్యా నవన విభాగం ప్రొఫెసర్ రాజా నాయక్ మాట్లా డుతూ షేడ్ నెట్, ఆర్కిడ్, హెలికోనియా పూల మొక్కల సాగు విధానాలు, మార్కెటింగ్‌పై రైతు లకు తెలియచేశారు. బంతి, చైనా ఆస్టర్ పూల సాగు ఆగస్టు, సెప్టెంబరు సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. పశువైద్యా ధికారి గిరినాథ్ మాట్లాడుతూ మిని గోకులం, రాయితీపై దాణాను పాడి రైతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యానశాఖ ఆధ్వర్యంలో అమ లులో గల రాయితీ పథకాలపై ఉద్యానశాఖాధికారి సుకుమార్ రెడ్డి రైతలకు వివరించారు. కేవీకే కో–ఆర్డినేటర్ డా. మంజుల, కేవీకే సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డా. పీరూ సాహెబ్ పాల్గొన్నారు.

## కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**నిసార్‌అహ్మద్**



గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న నిసార్‌అహ్మద్

మదనపల్లె రూరల్ : పోతపోలు, సీటీయం, కొత్తవా రిపల్లె పంచాయతీలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయ కులను శనివారం నియోజకవర్గ సమన్వయకర్త నిసా ర్‌అహ్మద్ పేరుపేరునా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆయా పంచాయతీల్లో వైఎస్సార్ సీపీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిం చారు. కూటమిప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకె ళ్లాలని సూచించారు. మండలంలోని పోతపోలు పం చాయతీ కొత్తగాండ్లపల్లెలో వైఎస్సార్ సీపీ నాయకులు పి.లక్ష్మణ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కొత్తగాండ్లపల్లెకు వెళ్లిన ఆయనకు, పి.ల క్ష్మణ కుటుంబసభ్యుల నుంచి ఆత్మీయ స్వాగతం లభించింది. ఆయన మాట్లాడుతూ రానున్న పం చాయతీ, మున్సిపల్ ఎన్నికలకు వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇప్పటినుంచే సిద్ధం కావాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్సార్ సీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రమణ, మల్లికార్జున, చిన్నకృష్ణ, ఖిజర్‌ఖాన్, కృష్ణప్ప, రఘునాథ్, యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులు ఆరోగ్యానికి ప్రమాదకరం



పొగాకు ఉత్పత్తులతో కలిగే అనర్థాలపై మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కల్పిస్తున్న స్వాస్థ ఆస్పత్రి వైద్యులు



వాల్మీకిపురంలో పొగాకు వ్యతిరేక ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది

మదనపల్లె రూరల్ : పొగాకు ఉత్పత్తులు ఆరోగ్యానికి ప్రమాదకరమని స్వాస్థ ఆస్పత్రి వైద్యులు లతశ్రీ, ఆదర్శ్ తెలిపారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్స వం, రక్తపోటు దినం సందర్భంగా సత్సంగ్ ఫౌండేష న్, స్వాస్థ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో మున్సి పల్ పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు లతశ్రీ, ఆదర్శ్ మాట్లాడుతూ...సిగరెట్లు, బీడీలు, గుట్కా వం టి పొగాకు ఉత్పత్తుల్లో ఉండే పొగ ఊపిరితిత్తులకు ప్రత్యక్ష నష్టం కలిగిస్తుందన్నారు. అందులో ఉండే టార్, నికోటిన్, కార్బన్ మోనాక్సైడ్ లాంటి విషపూ రిత అంశాలు కేన్సర్‌కు మాత్రమే కాకుండా గుండెజ బ్బులు, స్ట్రోక్, సీఓపీడీ వంటి ప్రాణాంతక వ్యాధులకు కారణమవుతాయన్నారు. పొగాకు పొగలో 7,000 కం టే ఎక్కువ రసాయనాలు ఉంటాయని, భారతదేశం లో దాదాపు 90శాతం నోటిక్యాన్సర్ కేసులు పొగలేని పొగాకు వల్ల సంభవిస్తున్నాయన్నారు. దీనితోపాటు అన్నవాహిక, గొంతు, క్లోమ క్యాన్సర్‌కు కారణ మవుతున్నాయన్నారు. ధూమపానం..చేసేవారిని మాత్రమే కాకుండా చుట్టూ ఉన్న వారిని ప్రమాదంలో పడేస్తుందన్నారు. ఇంట్లో వృద్ధులు, పిల్లలు, గర్భిణీ లలో పాసివ్ స్మోకింగ్ పొగ క్యాన్సర్, ఉబ్బసం, ఊపి రితిత్తుల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుందన్నారు. పొగాకు శరీరంలోని దాదాపు ప్రతి భాగాన్ని ప్రభా వితం చేస్తుందన్నారు. అలాగే దాదాపు 30 శాతం మంది భారతీయులు అధిక రక్తపోటుతో బాధపడు తున్నారని, ఇది గుండెజబ్బులు, పక్షవాతం, కిడ్నీ ఫెయిల్యూర్, అకాలమరణాలకు కారణమవుతోం దన్నారు. ఉప్పు తగ్గించి తీసుకోవడం, శారీరక శ్రమ పెంచడం, ఒత్తిడిని తగ్గించుకోవడం వంటి సాధారణ జీవనశైలి మార్పుల ద్వారా రక్తపోటు వల్ల వచ్చే 80శాతం గుండెపోటు, పక్షవాతాలను నివారించవచ్చ న్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటంతో పాటు రక్తపో టును అదుపులో ఉంచుకుంటే మరింత కాలం ఆరో గ్యంగా ఉండేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్ర మంలో స్వాస్థ హాస్పిటల్ ఫీల్డ్ ఆఫీసర్ పవన్, మున్సి పల్ వర్కర్స్ పాల్గొన్నారు.

**పొగాకుతో అనారోగ్యం**

కలికిరి(వాల్మీకిపురం) : పొగాకు వాడకంతో అనా రోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లేనని వాల్మీకిపురం సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సోని అన్నారు. ప్రపం చ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వాల్మీ కిపురం పొగాకుతో కలిగే అనార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాను వినియోగంతో వారి అనా రోగ్యంతో పాటు ఇతరుల అనారోగ్యానికి కారణమ వుతారని, పొగాకు అవాటున్న ప్రతి ఒక్కరు అలవా టును మానుకోవాలన్నారు. పొగాకు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. వైద్యాధికారులు శివాని, ఆసిఫ్, హెచ్ఈ మహమ్మద్ రఫీ, టి.బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి, ఫిజియోథెరపిస్ట్ కృష్ణ, హెడ్ నర్స్ గోవిందమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అహిల్యాబాయి జయంతి



మాట్లాడుతున్న బీజేపీ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు బాలజ్యోతి

మదనపల్లె సిటీ : మహారాణి అహిల్యాబాయి జయం తి వేడుకలు స్థానిక అమ్మచెరువుమిట్ట వద్దనున్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో శనివారం బీజేపీ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ మహిళామోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు బాలజ్యోతి మాట్లాడుతూ అహిల్యాబాయి జీవితం భావితరానికి ఒక స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె జీవిత విశేషాలు, పాలనా నైపుణ్యం, సేవా నాయకత్వం గురించి వివ రించారు. కేంద్ర ప్రభుత్వం అహిల్యాబాయి హోల్కర్ చేసిన కృషికి గుర్తింపుగా స్త్రీ శక్తి పురస్కారాన్ని నెలకొ ల్పారన్నారు. ఇండోర్‌లో విమానాశ్రయానికి ఆమె పేరు నామకరణం చేశారన్నారు. బీజేపీ నాయకులు పిల్లాస్వామినాయక్, కిరణ్‌కుమార్, వెలుగు కార్య దర్శి ఉదయమోహన్‌రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.